ఆలయాలకు పోటెత్తిన భక్తజనం

- శివనామస్మరణతో మార్మోగిన క్షేత్రాలు
- ప్రత్యేక పూజలు చేసిన అర్చకులు, భక్తులు

కార్తీక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 1 :కార్తీక మాసం చివరి రోజు, ఆదివారం అమావాస్య పురస్కరించుకొని అ లం పూర్ శైవక్షేత్రానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం బాల బ్రహ్మేశ్వర స్వామి, జోగుళాంబ దర్శనం కోసం భక్తులు బారులుదీరారు. తెల్లవారుజామునే భక్తులు అలంపూర్‌కు చేరుకొని తుంగభద్రానది ఘాట్ వద్ద నదిలో పుణ్యస్నానాలు ఆచరించి నది ఒడ్డున మెట్ల వద్ద కార్తీక దీపాలను వెలి గిచి మొక్కులు చెల్లిం చుకున్నారు. అనంతరం భక్తులు బాల బ్రహ్మేశ్వరస్వా మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో ఉన్న శివలింగాల వద్ద కార్తీక దీపాలను వెలిగించి పూజలు చేశారు. జోగుళాంబ ఆలయంలో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకొని అభిషేకాలు, కుంకుమార్చనలు ఇ తర పూజలు చేశారు. ఆలయం ఎదుట, ఉసిరి చెట్టు కింద భక్తులు కార్తీక దీపాలను కుటుంబ సభ్యులతో కలిసి వెలిగించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సి బ్బంది దర్శనం భాగ్యం కల్పించారు. కార్తీక మాసం ఆఖరి రోజు కావడంతో స్వామి వారి, అమ్మవారి దర్శనానికి 20వే ల మంది పైగా భక్తులు దర్శనం చేసుకున్నారని ఆలయ ఈవో పురేందర్‌కుమార్ తెలిపారు.

చెన్నకేశవుడికి సహస్ర దీపోత్సవం

గద్వాల టౌన్, డిసెంబర్ 1 : గద్వాల కోటలోని భూలక్ష్మీచెన్న కేశవుని సన్ని ధిలో కార్తీక మాసం చివరి రోజు ఆదివారం సహస్ర దీపోత్సవం నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా ఆలయంలో అర్చకులు స్వామి వారికి, ఉసిరి, తులసి కోటలకు పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు మహా దీపోత్సవాన్ని వెలి గిచి ఉత్సవాలకు సమాప్తం పలికారు. అంతకుముందు స్వామి వారిని పల్లకీపై ఆలయం ప్రాంగణంలో ఊరేగించారు. కార్తీక బహుళ అమావాస్యను పురస్కరించుకుని నది అగ్రహారంలోని కృష్ణా నది తీరాన ఆదివారం సాయంత్రం అనంత దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రసన్నాచారి, ప్రమోదాచారిలు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం కల్యాణ వేంక ట్వేర స్వామి ఆలయం లో స్వామి వారికి విశిష్ట పూజలు, అభిషేకాలు నిర్వ హించి పల్లకీపై స్వామి వారిని ఊరేగించారు. అలాగే ఎర్రబండపై కొలువు దీరిన శ్రీ సంపూర్ణలిం గేశ్వర స్వామి సన్నిధిలో అఖండ జ్యోతిని వెలించారు. జ్యోతిని దర్శిం చుకునేం దుకు అనేక మంది భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ప్రభాకర్, నరహరిజోషి, ధనుంజయచారి పాల్గొన్నారు.

ఘనంగా.. అమావాస్య పూజలు

గట్టు, డిసెంబర్ 1 : కార్తీక అమావాస్య పర్వదినాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గండి ఆంజనేయ స్వామి ఆలయంలో అభిషేకం నిర్వ హించారు. స్వామివారికి భక్తులు అధిక సంఖ్యలో దర్శిం చుని పూజలు చేశారు. అయిజ మండలం ఉప్పలకు చెందిన రవి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మాచర్లలోని చెన్న కేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమావాస్య సందర్భంగా లింగా పురంలోని వీరాంజ నేయ స్వామి ఆల యాన్ని భక్తులు దర్శిం చుకున్నారు. అన్నదానం కార్య క్రమాన్ని నిర్వ హించారు.

బీచుపల్లి క్షేత్రంలో..

ఇటిక్యాల, డిసెంబర్ 1 : బీచుపల్లి పుణ్య క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. కార్తీకమాసం ముగింపు, ఆదివారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరిం చుని బీచుపల్లి క్షేత్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు మారు తాచారి, సందీపాచారి, వాల్మీకి పూజారులు స్వామివారికి అభిషేకం, ఆకుపూజ మహామంగళహారతి, తీర్థ ప్రసాదాల నివేదన కార్యక్రమాలను నిర్వహించారు. అమావాస్యను పురస్కరించుకొని వేలాదిగా భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లిం చుకున్నారు. అంతకు ముందు పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు శివాలయ పరిసరాల్లో కార్తీక దీపాలను వెలిగించారు. కార్య క్రమాలను ఆలయ ఈవో రామ కౌండ్ పర్య వేక్షించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

కొంకలలో అఖండ భజనలు

వడ్డేపల్లి, డిసెంబర్ 1 : మండలంలోని కొంకలలోని నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం పూర్తవుతున్న సందర్భంగా ఓం నమశివాయ పంచాక్షరి మంత్రాన్ని 24 గంటల పాటు స్మరిస్తున్నారు. దీంతో ఆలయం పరిసరాలు శివనామస్మరణతో మార్మోగాయి. కార్యక్రమంలో కొంకల, వెంక టాపురం అయిజ, తనగల , ముండ్లదిన్నె, పచ్చర్ల గ్రామాల భజన కళా కారులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహి ళు భజన కార్య క్రమంలో పాల్గొన్నారు.

మల్దకల్‌లో..

మల్దకల్, డిసెంబర్ 1 : కార్తీక మాసం చివరి రోజు ఆదివారం అమావాస్య పురష్కరిం చుకొని ఆదిశిలా క్షేత్రంలోని లక్ష్మీవేంక ట్వేర స్వామి ఆలయం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేప ట్టారు. కకా తీయ టెక్నో పాఠశాల, శివశివాని పాఠశాల యాజమన్యం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. సద్దలోనిపల్లి గ్రామంలో వెల సిన కృష్ణస్వామి ఆలయంలో పల్లకీసేవా, అన్నదానం కార్య క్రమం నిర్వ హించారు.

రథోత్సవంపై ఊరేగిన అంజన్న

అయిజ/అయిజరూరల్, డిసెంబర్ 1 : పంచముఖ ఆంజనేయస్వామి రథోత్సవంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దులోని కర్ణాటక రాష్ట్రం, రాయిచూరు జిల్లా, గణద ళులో వెలి సిన పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆదివారం కార్తీక మాసం ముగింపు, అమావాస్య కావడంతో భక్తులు పంచముఖ ఆంజ నేయ స్వామి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు అర్చకులు స్వామికి అభిషేకం, ఆకుపూజ, పుష్పాభిషేకం నిర్వహించారు. సంకాపురం గ్రామ శివారులో వెల సిన భవాని శంకరుడికి మహి ళు కార్తీక దీపాలు వెలి గిచి శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లిం చుకొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

కేటీదొడ్డి : శ్రీపాగుంట స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

మల్దకల్ : సద్దలోనిపల్లిలో పల్లకీసేవా నిర్వహిస్తున్న భక్తులు

అలంపూర్ అమ్మవారి ఆలయం ఎదుట కార్తీక దీపాలు వెలిగించిన భక్తులు


మల్దకల్ ఆలయంలో బారులు తీరిన భక్తులు

తిక్కవీరేశ్వర స్వామికి విశేష పూజలు

అయిజ పట్టణంలోని తిక్కవీరేశ్వర స్వామికి భక్తులు విశేష పూజలు చేశారు. ఆదివారం అమావాస్యను పురస్కరిం చుని తిక్కవీరేశ్వరస్వామిని ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయానికి చేరుకుని పూజలు నిర్వ హించారు. ఉదయం తిక్కవీరేశ్వరస్వామికి అభిషేకం, అలంకరణ, పుష్పాభిషేకం, అర్చనలు నిర్వహించారు. అలాగే అయిజ పట్టణంలోని స్వయంభూ కట్టకింద తిమ్మప్ప స్వామి, వీరబ్రహ్మేంద్ర శివరామాంజనేయస్వామి, భ్రమరాం బిక, గుంతరామలింగేశ్వరస్వామి, ఉత్త నూల్ ధన్వంతరి వేంకటేశ్వరస్వామి, తుపత్రాల గ్రామంలోని ఆంజనేయస్వామి ఆల యాల్లో భక్తులు పూజలు చేశారు.

కేటీదొడ్డిలో..

కేటీదొడ్డి, డిసెంబర్ 1 : మండలంలోని వివిధ గ్రామాల ప్రధాన దేవాయాలు బుధవారం భక్తులతో కిక్కిరిసి పోయాయి. మండలంలోని వెంకటా పురంలో వెల సిన వేంక ట్వేశ్వరస్వామి ఆలయం, మండల కేంద్రంలోని శివాలయంలో, నంది న్నెలో మల్లికార్జున ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో ఆదివారం అమావాస్య సందర్భంగా భక్తులతో కిటకిట లాడాయి కార్తీకమాసం చివరి రోజు సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కలు చెల్లించుకున్నారు. పాగుంట వేంక ట్వేర ఆల యానికి కర్ణాటక నుంచి భక్తులు పాద యాత్ర ద్వారా వచ్చి ప్రత్యేక పూజలు చేపట్టారు.

అలంపూర్‌లో ఉసిరిచెట్టు కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

వడ్డేపల్లి : కొంకలలో భజనలు చేస్తున్న భక్తులు

సంకాపురంలో శివుడికి పూజలు చేస్తున్న భక్తులు

బాధితుడికి మాజీ మంత్రి పరామర్శ

శ్రీనివాసులును పరామర్శిస్తున్న మాజీ మంత్రి

ఖిల్లా ఘణపురం, డిసెంబర్ 1 : మండలంలోని మామిడిమాడ గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ అని మోళి శ్రీనివాసులు ఇటీవల ప్రమాదానికి గురై గాయలపాల య్యాడు. ఆయన హైదరాబా డ్‌లోని మెడి కవర్ దవా ఖానలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజ న్‌రెడ్డి ఆదివారం దవాఖానకు వెళ్లి చికిత్స పొందుతున్న శ్రీనివాసులును పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసు కొని మెరు గైన వైద్యం అందించాలని సూచించారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది

- కేసీఆర్ గోటికి కూడా రేవంత్‌రెడ్డి సరిపోరు
- కాంగ్రెస్ కుమ్ములాటలతో నడిగడ్డలో అభివృద్ధి ఆగిపోయింది
- బీఆర్ఎస్ నాయకుడు హనుమంతు నాయుడు

సమావేశంలో మాట్లాడుతున్న హనుమంతునాయుడు

గద్వాల, డిసెంబర్ 1 : కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫల మైందని బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగా ణభవ న్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలో శనివారం నిర్వహించిన రైతు పండుగ కార్యక్రమంపై విమర్శలు గుప్పించారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫల మైందన్నారు. 2014 ముందు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఉండేదని అప్పుడు ఈ నడిగడ్డ ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లేవారని చెప్పారు. 2014 తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణం చేసి పూర్తి చేయడంతో నడిగడ్డలో వలసలు పూర్తిగా ఆగిపో యాయని చెప్పారు. రైతుల పండుగ పేరుతో ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి మహ బూబ్‌నగర్‌లో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు మరోసారి మొండిచేయి చూపారన్నారు. రైతులకు సంబం ధించి రైతుభరోసా పై ఎటువంటి ప్రకటన చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని, కేసీఆర్ గోటికి కూడా రేవంత్‌రెడ్డి సరిపోరన్నారు. నడిగడ్డలో కాంగ్రెస్ కుమ్ములాటల వల్ల నడిగడ్డ అభివృద్ధి పూర్తిగా నిలిచి పోయిందన్నారు. మంత్రులు ప్రాజెక్టులను చుట్టపు చూపుగా వచ్చి చూసి వెళ్లారే తప్పా అందుకు అవసరమైనా నిధులు కేటాయించలేదన్నారు. నిన్న జరి గిన రైతు సదస్సు రైతుల మేలు కోసం కాదని ప్రజలమెప్పు కోసం తాపత్రయ పడుతూ సభకు వచ్చిన రైతులచే మంత్రులకు చప్పట్లు కొట్టిం చడానికి రైతు సదస్సు ఏర్పాటు చేసినట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి అభివృద్ధి పనులకు నిధులను మంత్రులను అడుక్కోవడం సిగ్గు చేటన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రైతు పండుగ పేరుతో రైతులను మరోసారి ముఖ్యమంత్రి మోసం చేశాడని చెప్పారు. సమా వేశంలో నాయకులు శ్రీరాములు, తిరుమలేశ్, రాజు, మునిశేర్య, తిమ్మప్ప గౌడ్, మాజ్, గంగా ధర్ పాల్గొన్నారు.

వరాహాంజనేయస్వామి ఉత్సవాలకు అంకురార్పణ

అయిజ, డిసెంబర్ 1 : కొలిచేవారికి కొంగు బంగారంగా విరాజిల్లు తున్న కొత్తపల్లి వరా హంజ నేయస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని వరా హంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం గ్రామ సమీపంలోని తుంగభద్ర నదికి భాజా భజంత్రీలు, మేళా తాళాలు, భజన బృందంతో వెళ్లిన ఆలయ కమిటీ సభ్యులు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తుంగభద్ర జలాలను తీసు కొచ్చారు. రాత్రి 8 గంటలకు వరాహాంజ నేయస్వామికి గంగాజలంతో అభిషేకం, పంచామృతాభిషేకం చేశారు. రాత్రి నందికోళ సేవ, వరా హంజ నేయస్వామి ప్రభోత్సవం నిర్వ హించనున్నారు. సోమవారం రాత్రి వరాహాంజనేయస్వామి రథోత్సవం నిర్వ హించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ తెలి పింది.

3న పొట్టేళ్ల కొట్లాట, సందెరాళ్లు ఎత్తు పోటీలు

వరాహాంజ నేయస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఈనెల 3న మంగళవారం పొట్టేళ్ల కొట్లాట పోటీలు, సందెరాళ్లు, గుబ్బల గుండ్లు, దొబ్బుడు గుండ్లు ఎత్తు పోటీలు నిర్వ హించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. పోటీలకు తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన బల భీములు, పొట్టేళ్లు తరలిరానున్నట్లు తెలి పింది.

4న ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్..

వరాహాంజ నేయస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరిం చుని ఈనెల 4న బుధవారం ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ (మ్యాట్‌పై) నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలి పింది. కబడ్డీ పోటీలో పాల్గొనే జట్లు రూ. 500 ఎంట్రీ ఫీజుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరింది.

ఉద్యోగానికే విరమణ బాధ్యతకు కాదు

- డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు

బీచుపల్లి దంపతులను సన్మానిస్తున్న డీఎస్పీ

ఆత్మకూరు, డిసెంబర్ 1: ఉద్యోగ విరమణ చేసే ఉద్యోగి ఉద్యోగానికే విరమణ చేస్తాడు కానీ తన బాధ్యతకు కాదని డీఎస్పీ వెంక ట్వేర్ రా వు అన్నారు. ఆదివారం స్థానిక పో లీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బీచుపల్లి ఉద్యోగ విరమణ కార్య క్రమానికి ఆయన ముఖ్యఅ తిథిగా విచ్చేసి మాట్లా డారు. పోలీసులు ఉద్యోగం నుంచి విరమణ పొందిన తమ బాధ్యతను ఎప్పటికీ మరువరని, సమాజం పట్ల తమకున్న బాధ్యతను నిర్వహిస్తూనే ఉంటారన్నారు. ఏడేళ్లుగా ఆత్మకూరులో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న బీచుపల్లి ఉద్యోగం పట్ల విధేయుడిగా ఉండి అందరి మన్ననలు పొం దాడన్నారు. ఈ సందర్భంగా బీచుపల్లి దంపతులను ఆయన ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్, పోలీసు సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని పోలీసులు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

కిష్టయ్యకు ఘన నివాళి

వనపర్తి టౌన్, డిసెంబర్ 1 : జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అమరుడైన పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్‌చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు లక్ష్మయ్య, శ్రీధర్, డాక్టర్ శ్రీనివాస్, ఆశోక్, బాలరాజు, యాదయ్య, రాగివేణు ఎర్రమన్నెం, శ్రీనివాసులు, నాగేంద్రం, కృష్ణయ్య, లక్ష్మయ్య, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల పరిశీలన

వనపర్తి టౌన్, డిసెంబర్ 1 : జిల్లా కేంద్రంలో మెరు గైన తాగునీటి వసతి కల్పన కోసం ఆదివారం మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్‌చైర్మన్ కృష్ణ ఆధ్వర్యంలో స్థలాన్ని పరి శీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమృత్ స్కీం ద్వారా నూతనంగా 500 కేఎల్ వాటర్ ట్యాంకుల ఏర్పాటుకు కోర్ల కోడు మిట్ల, అయ్యప్ప స్వామి ఆలయం, పీర్లగుట్ట పైన ట్యాంక్ నిర్మాణానికి స్థల పరిశీలన చేపట్టారు. నూతన ట్యాంకులు నిర్మిస్తే అన్ని ప్రాంతాల్లో రోజువారీగా తాగునీరు ఇచ్చేం దుకు ఉపయోగపడనున్నట్లు వారు చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త సతీశ్‌కుమార్, పట్టణా ధ్యక్షుడు చందర్, కౌన్సిలర్లు వెంక ట్వేర్లు, లక్ష్మి, రవి, వినోద్, సమిద్, అమృత్ స్కీం డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

జోగుళాంబ సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ ఐజీ

అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న ఐజీ

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 1: అలంపూర్ జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐజీ త్రివి క్రమ వర్మ దర్శిం చుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి బాల బ్రహ్మేశ్వర ఆలయంలో ఏకవార రుద్రా భిషేకాలు, అర్చన నిర్వ హించారు. అలాగే జోగుళాంబ ఆలయంలో కుంకుమార్చనలు నిర్వహించి ఆలయ అర్చకులు ఐజీకి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో పురేందర్ కుమార్ ఐజీని సత్కరించారు. కార్య క్రమంలో సీఐ రవి బాబు ఎస్సై వెంకటస్వామి ఉన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 1 : ఉండవెల్లి మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ పట్టుకున్న ఘటన ఆదివారం చోటుచేసుకున్నది. ఎస్సై మహేశ్ కథనం ప్రకారం పగిడి యాల, పాతకోట గ్రా మం నుంచి ఉండ వెల్లి మండలానికి అక్రమంగా టిప్పర్ ద్వారా ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం రావడం తో పైరో పురం నుంచి ఉండ వెల్లికి వచ్చే దారిలో టిప్పర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్ శివకుమార్, విజయ్‌కుమార్‌పై కేసునమోదు చేశామని ఎస్సై తెలిపారు.

ఎయిడ్స్ నిర్మూలన అందరి బాధ్యత

గద్వాల టౌన్, డిసెంబర్ 1 : ఎయిడ్స్ నిర్మూలన అందరి బాధ్యతని డీఎ ల్‌ఎస్ఏ సెక్రటరీ కవితా దేవి అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఎం హెచ్‌వో కార్యాలయంలో ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరిం చుని ఆదివారం ఏర్పాటు చేసిన అవగా హన సదస్సుకు ఆమెతోపాటు ఇన్‌చార్జి డీఎం హెచ్‌వో సిద్ధప్ప ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధుల పట్ల విద్యార్థులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. అనంతరం వ్యాధి నిర్మూలనలో భాగస్వాములై తమ వంతు పాత్ర పోషించిన వారికి ప్రశంసా పత్రాలను అంద జేశారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలో అవగా హన ర్యాలీ నిర్వహించారు. కార్య క్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శ్రీనివాసులు, డాక్టర్లు రాజు, నవీన్‌కుమార్ రెడ్డి వినోద్, ప్రియాంక, ఇందిర, మాధుర్య, ఏంజెల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురుకుల బాట

వనపర్తి, గద్వాలలో విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న బీఆర్ఎస్వీ నాయకులు

వనపర్తి టౌన్/గద్వాల రూరల్, డిసెంబర్ 1 : జిల్లా కేంద్రంలోని మహా త్మాగాంధీ జ్యోతిబా పూలే గురుకుల బీసీ పాఠశాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం గురుకుల బాట కొనసాగించారు. మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని గురుకుల పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పురు గు అన్నం, నీళ్ల చారు, రుచికరమైన ఆహారం లభిం చడంలేదని, పరిసరాలన్ని అపరిశుభ్రంగా ఉన్నాయని, వర్కర్ల కొరత , విద్యార్థులకు రూమ్‌ల కొరత, క్లాస్‌రూమ్‌లే వంటగదిగా మారాయని విద్యార్థులు చెప్పారు. స్థానిక అధికారులకు ఎన్ని మార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని, కాస్మోటిక్ చార్జీలు 6 నెలలుగా రావడం లేదని విద్యార్థులు తెలి పినట్లు బీఆర్ఎస్వీ నాయకులు చెప్పారు. ఏమైనా సమస్యలుంటే హెల్ప్ లైన్ నెంబర్ 8522044336ను సంప్రదించాలని వారు విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా గద్వాల జిల్లా కేంద్రంలోని వీరాపురం వద్ద ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలని గురుకుల బాట జిల్లా ఇన్‌చార్జి కుర్వ పల్లయ్య సందర్శించి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో కనిస మౌలిక వసతులు, డైనింగ్ హాల్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారన్నారు. విద్యార్థులకు క్లాస్ రూములు లేక పోవడంతో అక్కడే రాత్రి పూట పడుకుంటున్నారని, బాత్రూంలో ట్యాపులు లేక పోవడంతో బకెట్లతో బాత్రూంలో కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. గురుకుల పాఠశాల అద్దె భవనం కావడంతో సరియైన వసతులు లేక ఇబ్బం దులు పడుతున్నారు. పాఠశాల, కళాశాలలో కలిపి 574 మంది విద్యార్థులుంటే ఇంతవరకు వారికి బూట్లు, రెండు నెలల కాస్మోటిక్ చార్జీలు ఇవ్వ లేదన్నారు. కార్య క్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు హేమంత్, నాయకులు గట్టు, శివయాదవ్, అమరేందర్, డాక్టర్ శివప్రసాద్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, సూర్య రెడ్డి అఖిలేందర్, కుషాల్, అజిత్, షరీఫ్, లక్ష్మీకాంత్, భువనచంద్ర, జహం గీర్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

వనపర్తి టౌన్, డిసెంబర్ 1 : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశానుసారం ఆదివారం ఎమ్మార్సీ భవనంలో విద్యార్థులకు వ్యాసర చన పోటీలు నిర్వహించి విజేత లైన వారికి బహుమ తులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో అబ్దుల్ గనీ హాజరై మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజ యోత్సవాలు అనే అంశంపై మండలస్థాయి వ్యాసర చన పోటీలను అన్ని పాఠశాలల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో నిర్వ హిలచామన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు డీఈవో మెమో ంటోలు అంద జేశారు. కార్య క్రమంలో జిల్లా విద్యా ధికారులు చంద్ర శేఖర్, గణేశ్‌కుమార్, మహానంది, శుభలక్ష్మీ, ఎంఈవోలు శ్రీనివా స్‌గౌడ్, మద్దిలేటి, జీహెచ్ ఎం శంకరయ్య, వరలక్ష్మీ, శ్రీనివాసులు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

వడ్డేపల్లి, డిసెంబర్ 1 : శాంతినగర్‌లో టీజేఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రామ్మోహన్ ఆధ్వర్యంలో తెలంగాణ యూత్‌డే సదస్సు గోడపత్రికలను ఆదివారం ఆవిష్కరించారు. హైదరా బాద్ ప్రెస్ క్లబ్‌లో ఈనెల 3న జరిగే ఈ సదస్సుకు తెలంగాణవాదులు, యూత్ మేధా వులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మధు, మహబూబ్ బాషా, నాయకులు ఉన్నారు.

ఆర్ఎస్‌పీను విమర్శించే అర్హత కొండా సురేఖకు లేదు

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వడ్డేపల్లి, డిసెంబర్ 1 : అలంపూర్‌లో పుట్టి అదనపు డీజీపీ స్థాయికి ఎది గిన ప్రవీణ్‌కుమార్‌ను విమర్శించే అర్హత మంత్రి కొండాసు రేఖకు లేదని ఆర్ఎస్‌పీ టీం నియోజకవర్గ ఇన్‌చార్జి బోరవెల్లి మహేశ్, బైరి పోగు రవి శుదర్ అన్నారు. ఆదివారం శాంతినగర్‌లో వారు విలేకరులతో మాట్లా డారు. కేవలం పత్రికలు, టీవీ వార్తల్లో తన పేరు రావాలనే తపన, సీఎం రేవంత ర్‌రెడ్డి దగ్గర మెప్పు పొందడం కోసం కొండాసురేఖ నిరా ధారణ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నేడు గురుకు లాల్లో జరుగుతున్న పుడ్ పాయిజన్ , విద్యార్థుల ఇబ్బందు బయట పడుతుండటంతో ఇలాంటి కుట్రపూరిత మైన మా